అంబేద్కర్, పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి
- గొల్లపల్లిలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహావిష్కరణ

గొల్లపల్లిలో విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, మే 1: వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం జడ్చర్ల మండలంలోని గొల్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. పేద ప్రజలు విద్య, సామాజిక, ఆర్థికపరంగా ఎదగాలన్నదే అంబేద్కర్, పూలే ఆశయమని చెప్పారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని ప్రతిఒక్కరూ ముందుకెళ్లాని పిలు పునిచ్చారు. అంతకుముందు పలు వురు నాయకులు మాట్లాడారు. కార్య క్రమంలో గిడ్డంగుల కార్పోరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజనీ, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, జాతీయ అవార్డు గ్రహీత దయాకర్, బీఆర్ఎస్, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు శాంత కుమార్, బాలవర్ధన్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, కరాటే శ్రీను, రామ్మోహన్, శంకర్‌నాయక్, రాములు, కృష్ణ, శశికిరణ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

నవాబ్‌పేట, మే 1: ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే మాన సిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తీగల్‌పల్లిలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం, బొడ్రాయి, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లిం చుకున్నారు. తీగల్‌పల్లి, ఇప్పోని బాయితో ఆలయాలను అద్భుతంగా నిర్మించారని కితా బిచ్చారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రశేఖర్ తీగల్‌పల్లి ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాడెమోని నర్సిం హులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనంతయ్య, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవుల కష్టంతోనే అందరికీ ఆరోగ్యం

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- కార్మికులకు దుస్తుల పంపిణీ

కార్మికులకు దుస్తులను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 1: మున్సిపాలిటీల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేం దుకు కార్మికులు ఎంతగానో శ్రమిస్తారని, వారి శ్రమతోనే ప్రజలందరికీ ఆనందం, ఆరోగ్యం సమకూరు తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి అన్నారు. గురువారం మేడే సందర్భంగా జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మే డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులందరికీ దుస్తు వులను పంపిణీ చేశారు. అనంతరం కార్మికులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రమ గొప్పదనాన్ని చాటిచెప్పే రోజే ఈ మేడే అన్నారు. శ్రమను గౌరవిద్దాం కార్మికులకు అండగా ఉందామన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ, గ్రామాల్లో పరిసరాల పరి శుభ్రతకు కార్మికులు అహర్నిశలు పాటుపడ తారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుష్పలత, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్లు చైతన్యనాయక్, రమేశ్, రాజు, సతీశ్, నాయకులు బాద్మి శివకుమార్, తెలుగు సత్తయ్య, కార్మికులు పాల్గొన్నారు.

సంస్కారవంతమైన చదువు కావాలి

బాలానగర్(రా జాపూర్), మే 1: విద్యార్థులకు సంస్కారవంతమైన చదువు కావాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. రాజా పూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలి తాలను సాధిం చిన హన్సిక (537), ఓం కుమారి (535) తదితరులను గురువారం అభినందించారు. ఎంఈవో సుధాకర్, రాజాపూర్ హెచ్ఎం శ్రీనివాసులు, కేజీబీవీ సీఆర్టీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు డీఈవో అభినందన

విద్యార్థులను సన్మానిస్తున్న డీఈవో ప్రవీణ్‌కుమార్

దేవరకద్ర, మే 1: మండల కేంద్రంలోని శ్రీవాణి శిశుమందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 10వ తరగతిలో మండల టాపర్లుగా నిలిచారు. దీంతో గురువారం డీఈవో ప్రవీణ్‌కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అర్చన 556, వల్లభ్ 550, సహస్ర 539, వరు ణ్‌సాయి 520 మార్కులు సాధించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ వినో ద్‌కుమార్, నాగేశం, చంద్రశేఖర్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల మండల కమిటీ ఏర్పాటు

దేవరకద్ర, మే 1: దేవరకద్ర, కౌకుంట్ల మండల జర్నలిస్టు కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవాధ్య క్షులుగా రమేశ్‌చారి, ప్రాణేశ్, అధ్యక్షుడిగా యండీ షఫి, ఉపాధ్య క్షులుగా ఎల్లస్వామి, కోశా ధికారిగా మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కార్యదర్శిగా మీర్జ వసీంబేగ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, సంతోష్, అశ్వ క్‌హుస్సేన్, మహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు శుభకాం క్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, BRINADA KUMARI KL D/O K LAZARUS, R/o H-No: 1-3-111/2, Rajendra Nagar, Mahabubnagar town and Dist., T.G., hereby State that I have changed my name from BRINADA KUMARI KL (as per my educational Certificates and Aadhar card recorded) to K.L. BRUNDA.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కార్మికుల హక్కుల సాధనకు పోరాడాలి

- మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి
- దప్పకొట్టి మేడే సంబురాలు ప్రారంభించిన రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల ఆటపాటలతో మేడే సంబురాలు

మహ బూబ్‌నగర్, మే 1: మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సంసిద్ధంకావాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షుడు సత్యనారయణ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో గురువారం జనరల్ దవాఖాన ప్రాంగణంలో మేడేను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఉద్యోగులు, పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషంట్ కేర్ సూపర్ వైజర్ కార్మికులు ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలు, రెడ్ క్యాప్స్ ధరించి ఏఐటీ యూసీ ఎర్ర జెండాలతో ప్రపంచ కార్మికులారా తమ హక్కుల సాధనకు పోరాడాలని నినాదాలు చేశారు. డప్పు దరువులతో మహిళా కార్మికుల కోలాటాలు వేశారు. ముందుగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబుదుల్లా కొత్వాల్ డప్పుకొట్టి కార్మికుల మహా ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సామాజిక గాయని శ్యామల పాడిన మేడే ఆటపాటలు కార్మికుల నృత్యాలతో మేడే సంబురాలు దద్దరిల్లాయి. అనంతరం తెలంగాణ మెడికల్ ఎంప్లాయిన్ యూనియన్, మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని జనరల్ దవాఖాన సూపరిం టెండెంట్ సంపత్ కుమార్ సింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి సురేశ్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు కోటేశ్వర్ రెడ్డి, బ్రాంచ్ అధ్య క్షుడు వెంకటేశ్, కిశోర్, భాస్కర్, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లా యిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి సతీశ్‌రెడ్డి, కామేశ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన బ్రాంచ్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట టౌన్, మే 1: నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని (ఏఐటీయూసీ) కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. కేంద్రం కొత్త చట్టాలను తీసు కొచ్చి కార్మి కుల హక్కులన కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయ కులు చెన్నప్ప, వెంకటయ్య, దవాఖాన సిబ్బంది, కార్మికులు ప్రవీణ్, మహేశ్వరి, నరేందర్, శ్రీరామ్, సంజీవ్, షఫీ, బాలాజీ, నర్సింహ, లక్ష్మమ్మ, సమీరా పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో ..

ధన్వాడ, మే 1: మండల కేంద్రంలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికులు ర్యాలీని నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదించారు. కార్యక్రమంలో కార్మిక సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, మే 1: మండల కేంద్రంలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్, ఆశ కార్యకర్తలు, హమాలీ కార్మిక సంఘం తదితరరులు మరికల్‌లో ర్యాలీని నిర్వహించారు. అనంతరం కార్మిక జెండాలను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలి

భూత్పూర్, మే 1: కార్మిక చట్టాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి కోరారు. గురువారం పట్టణ కేంద్రంలో చౌరస్తాలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో జీపీ, మున్సిపాలిటీ, అంగన్‌వాడీ సిబ్బంది, భవన నిర్మాణ, హమాలీ సంఘం సభ్యులు, ఆశవర్కర్లు, భోజన కార్మికులు పాల్గొన్నారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, మే 1: మేడే స్ఫూర్తితో కార్పొరేట్ విధానాలపై పోరాడుదామని సీపీఐ మాస్‌లైన్ జిల్లా నాయకులు పెద్దింటి రామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ జెండా ఆవి ష్కరించారు. కార్య క్రమంలో డివిజన్ నాయకులు తాయప్ప, సాయి, మధు, మహదేవ్, రాకేశ్, ఎల్లప్ప, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహమ్మదాబాద్, మే 1: మండలంలోని జూలపల్లి, మమ్మదాబా ద్‌లో గురువారం కార్మికులు ఎర్ర జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు నర్సిం హులు, శివ, మొగులయ్య, అంజిలయ్య, భీమయ్య, రాములు, నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

హన్వాడ మండలంలో..

హన్వాడ, మే 1: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను అమలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని టంకర, మునిమోక్షం, హన్వాడలో సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, టీయూసీఐ సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య, ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ సలీం, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి వెంకట్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ జయరామ ఆధ్వర్యంలో..

మహబూ బ్‌నగర్, మే 1: జిల్లా కేంద్రంలోని శ్రీరామజయరామ మారుతి షోరూంలో గురువారం ఎంప్లా యిస్ డే సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ వెంక టేశ్వర్లు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మారుతీ సేల్స్ జనరల్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, రామకృష్ణ, రాందాసుయాదవ్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు నటరాజ్, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

టీయూసీఐ ఆధ్వర్యంలో

పాలమూరు, మే 1: వ్యవసాయ మార్కెట్ ఆవరణలో టీయూసీఐ ఆధ్వర్యంలో గురువారం మే డే నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్, జిల్లా రైస్‌మిల్లు అండ్ వర్కర్స్ యూనియన్, హమాలీ సంఘం నాయకులు తరులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, మే 1: మండలంలోని బోడ జానంపేటలో గురువారం మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ గ్రామాల్లో కార్మిక దినోత్సవం జెండాను ఆవి ష్కరించారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, మే 1: పట్టణ పరిశుభ్రతలో కార్మికుల పనితీరు ఎంతో ముఖ్య మైనదని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్య క్షుడు విశ్రాంత ఉపా ధ్యా యుడు గోపాలం అన్నారు. మేడేని పురస్కరించుకొని గురువారం పురపాలక కార్యాలయంలో విధులు నిర్వ హిస్తున్న 70మంది కార్మి కులను, 30మంది హమాలీ కార్మికులను సత్కరించినట్లు తెలిపారు. అలాగే టీయూసీఐ జిల్లా అధ్య క్షుడు కిరణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ సమీపంలో జెండావిష్కరించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆశన్న, నర్సింహ, శంకరమ్మ, మహేశ్వరమ్మ, అంజి, హరి, ఆకాశ్ ఉన్నారు.

ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి

ఊట్కూర్, మే 1: కార్మిక, కర్షక రాజ్యం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పీవైఎల్ జిల్లా ఉపాధ్య క్షుడు సిద్ధు పిలు పునిచ్చారు. గురువారం మండలంలోని బిజ్వార్‌లో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. గ్రామ పంచాయతీ, భవన నిర్మాణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతు సంఘం నాయ కులు పాల్గొని ర్యాలీ నిర్వ హించారు. కార్య క్రమంలో భవన నిర్మాణ, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే బస్‌స్టాండ్ కూడ లిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంక టరామరెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఎగర వేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండలాధ్య క్షుడు నారాయణ, రమా దేవి పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్నశ్రీరామజయరామ సంస్థ ఉద్యోగులు

భూత్పూర్‌లో జెండావిష్కరిస్తున్న నాయకులు

మరికల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో..

పాలమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న టీయూసీఐ నాయకులు

కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

- న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఇందిర

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర

పేటలో మాట్లాడుతున్న వింధ్యానాయక్

జడ్చర్లటౌన్, మే 1: కార్మికులు హక్కులు పొందేందుకు న్యాయసేవాధికార సంస్థ సహకారాన్ని అందిస్తోందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి ఇందిర అన్నారు. కార్మికుల దినోత్సవం పురస్కరిం చుకొని జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్లలోని అంబేద్కర్ కళా భవన్‌లో కార్మికుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసం ఘటిత, సంఘటిత కార్మికులకు పనిగంటలు, వేతనాలనుద్దేశించి మాట్లాడారు. ఆడ, మగ తేడాలేకుండా కార్మికులందరికీ సమాన వేతనాలు అందించాలని చట్టాలు తెలియ జేస్తు న్నాయన్నారు. కార్మికులందరూ చట్టాలపై అవగాహన కల్పించుకోవాల్సినవసరం ఉందన్నారు. అంతకు ముందు పలువురు యూనియన్ల నాయకులు మాట్లాడారు. కార్మికుల సమస్యలను గురించి వివరించారు. కార్య క్రమంలో బార్ అసో సియేషన్ అధ్యక్షుడు మాలి క్‌షా కీ, న్యాయవాదులు విశ్వే శ్వర్, పాండుకుమార్, సాహి త్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పేట మున్సిపాలిటీలో న్యాయ విజ్ఞాన సదస్సు

నారాయణ పేట, మే 1: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పేట మున్సిపాలిటీ ఆవరణలో జిల్లా న్యాయ సేవా ధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీ సెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి వింధ్యానాయక్ అధ్య క్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా వింధ్యానాయక్ మాట్లాడుతూ మే 1 కార్మికులందరి స్మారక దినమన్నారు. కార్మికుల శ్రమకు గౌరవం ఇవ్వడానికి, వారి హక్కుల కోసం పోరాటం చేసిన వారిని గుర్తు చే కోవడానికి మే 1న మే డే జరు పుకుంటామన్నారు. అసిస్టెంట్ పీపీ సురేశ్ ప్రస్తుతం సమాజంలో కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలు తీర్చడానికి ఉన్న చట్టాలను వివరించారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ.. పెట్టు బడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు శ్రమదోపిడి, ఎక్కువ పని చేయించుకోవడం సర్వసా ధారణమన్నారు. అదేవిధంగా న్యాయ సలహాల కోసం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి ఎలాంటి న్యాయ సమస్య ఉన్నా.. దానికి తగిన పరిష్కారం, సలహా పొందవచ్చని తెలియజేశారు. సమావేశంలో లేబర్ ఆఫీసర్ మహేశ్‌కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నీట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ విజయేందిరబోయి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మే 1: ఈ నెల 4న నీట్ నిర్వహణకు పకడ్బం దీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విజ యేందిరబోయి సంబం ధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్ట రేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో చీఫ్ సూపరిం టెండెంట్లు, పరి శీలకులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా నీట్ నిర్వ హించాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే పరీక్షకు జిల్లాలో 4,454 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందుగానే సందర్శించి చెక్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఎస్పీ వెంక టేశ్వర్లు, నీట్ నోడల్ అధికారి సురేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

పాల మూరు, మే 1: మహ బూబ్‌నగర్ రూరల్ మండలంలోని కోటకదిర పీఏసీఎస్ ఆధ్వర్యంలో అప్పాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని కలెక్టర్ విజయేందిర బోయి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొని ట్యాగ్ చేసిన మిల్లుకు పంపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శంకరాచారి, సహకార అడిట్ అధికారి టైటస్ పాల్, రూరల్ తాసీల్దార్ సుందర్‌రాజ్ ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్/నవాబ్‌పేట, మే 1: జిల్లాలో మైనారిటీ గురుకుల విద్యాల యాలు, ప్రభుత్వ, జెడ్పీ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కలెక్టర్ విజయేందిర బోయి గురువారం అభినందించారు. మైనారిటీ గురుకుల బాలుర-1, 2, 3, గురుకుల బాలికల విద్యాలయం-1, 2, 3, జడ్చర్ల గురుకుల బాలికలు, బాలుర, దేవరకద్ర గురుకుల బాలుర-2 విద్యార్థులను అభినందించారు. జిల్లా టాపర్‌గా నిలిచిన కొల్లూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి సాయిచరణ్‌తేజ తోపాటు బాదేపల్లి జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థినులు అనన్య, తేజస్విని, సాహితిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ ఖాజా బహుద్దీన్, డీఈవో ప్రవీణ్‌కుమార్, ఏఎంవో శ్రీనివాస్, కొల్లూరు హెచ్ఎం శ్రీకాంత్, బాదేపల్లి హెచ్ఎం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో అగ్రస్థానంలో నిలపాలి

నారాయణపేట టౌన్, మే 1: పదో తరగతి ఫలి తాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిచేలా ఉపాధ్యయులు, తల్లిదండ్రులు కృషిచేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం కలెక్ట రేట్‌లో పదో తరగతి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, ఉపా ధ్యా యులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు విశ్లే షణ చేసు కోవాలన్నారు. ప్రతి ఉపాధ్యా యుడు మెరుగైన బోధన అందించాలన్నారు. అనంతరం ఉత్తమ ఫలి తాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో గోవిందరాజు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రషీద్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

దరఖాస్తులు పరిశీలించాలి

మద్దూర్, ఏప్రిల్ 1: భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మద్దూర్ మండలంలోని రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదేశించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిం చిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తీసు కునే చర్యలు వివరించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్‌కుమార్, ఆర్డీవో రాంచందర్ నాయక్, తాసీల్దార్ అనిల్‌కుమార్, డీటీ వాసుదేవ్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

నారాయణ పేట, మే 1: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల రోజులపాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ ఈనెల మే 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమ తులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్‌ల్లో కార్య క్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమ తులు లేకుండా పై కార్య క్రమాలు నిర్వహించిన నిర్వాహ కులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని, ఎలాంటి కార్య క్రమాలు నిర్వ హించాలన్నా ముందస్తు దరఖాస్తు చేసు కొని అనుమ తులు తీసు కోవాలని ఎస్పీ కోరారు.

రోడ్డు ప్రమాదంలో కార్లు ధ్వంసం

ధ్వంసమైన కారు

బాలానగర్, మే 1: జాతీయ రహదారిపై బాలానగర్ సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసమ య్యాయి. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతం లో బాలానగర్ పెట్రోలు బంక్ సమీపంలో హైదారా బాద్ నుంచి పులి చెరుదుల వెళ్తున్న కారును తమిళనాడుకు వెళ్తున్న మహారాష్ట్రకు చెందిన భారీ కంటైనర్ వెనుక నుంచి ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో పులి చె దుల వెళ్తున్న కారు ముందున్న మరో కారును ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏ ప్రమాదం జరుగనప్పటికీ, కార్లు రెండు ధ్వంసమ య్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

మూసా పేట(అడ్డాకుల), మే 1: అడ్డాకుల జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి మధ్యలోకి దూసుకెళ్లిన ఘటన గురువారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. కర్నూల్ జిల్లా గుడిపాడుకు చెందిన పుల్లారెడ్డి హైదరాబా ద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి రెండుకార్లలో వస్తున్నారు. మార్గమధ్యంలో అడ్డాకులకు రాగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి పూల చెట్ల మధ్యలోకి దూసుకెళ్లింది. ఘటనలో పుల్లారెడ్డితోపాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి.

వేసవి క్రీడాశిక్షణా శిబిరాలు ప్రారంభం

మహ బూబ్‌నగర్ అర్బన్, మే 1: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరా బాద్, కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఈనెల 1వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిం చనున్నట్లు జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసో సియేషన్ అధ్య క్షుడు ఎన్పీ వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనిత, కురుమూర్తి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.